TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 103 | శుక్రవారం 06-12-2024 | పేజీలు : 5 | వెల :4/-

# తెలంగాణ తల్లి విగ్రహా విష్కరణకు కేసీఆర్‌ను ఆహ్వానిస్తాం..

## రేవంత్ రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆహ్వానిస్తామని, మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్లి ఆయనను ఆహ్వానిస్తారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ని కూడా ఆహ్వానిస్తామన్నారు. ఈ నెల 9న విగ్రహావిష్కరణ ఉంటుందన్నారు. మనలో తమిళనాడు స్ఫూర్తి లోపించిందని వ్యాఖ్యానించారు.ప్రభుత్వం అంటే 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రమే కాదని, 119 మంది ఎమ్మెల్యేలు కలిస్తేనే ప్రభుత్వం అవుతుందన్నారు. ప్రతిపక్ష నేత కుర్చీ ఖాళీగా ఉండటం రాష్ట్రానికి మంచిదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని... ఆయన తన చతురతతో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని సూచించారు. కేసీఆర్ గారూ... అసెంబ్లీ సమావేశాలకు రండి, సూచనలు ఇవ్వండని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. కుటుంబ పెద్దగా మీ పిల్లలు (బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి) తప్పు చేస్తే వారికి సర్ది చెప్పాలని సూచించారు. కేసీఆర్ సభకు వచ్చి పెద్దరికాన్ని నిలబెట్టుకోవాలన్నారు. కేసీఆర్ ఇష్టపడ్డా... లేకున్నా ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు.

- కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ని కూడా ఆహ్వానిస్తామన్న ముఖ్యమంత్రి
- ప్రభుత్వం అంటే 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రమే కాదని వ్యాఖ్య
- కేసీఆర్ సభకు వచ్చి సూచనలివ్వాలని విజ్ఞప్తి

ఉమ్మడి రాష్ట్రంలో మంచి సంప్రదాయం ఉండేదని, సభలో కొన్ని అంశాలపై చర్చించి ఆ తర్వాత ప్రజల సమస్యలపై ప్రత్యక్షంగా అప్పటి మంత్రులను కలిసి... నిధులు రాబట్టుకునే వాళ్లమని గుర్తు చేసుకున్నారు. కానీ తెలంగాణ వచ్చాక గత పదేళ్లు అలాంటి అవకాశం లభించలేదన్నారు. కనీసం సీఎం సచివాలయానికి కూడా రాలేదన్నారు. ప్రజలు అన్నీ గమనించి బీఆర్ఎస్‌ను అధికారానికి దూరం చేశారన్నారు. ఇప్పటికైనా వారి ఆలోచన విధానంలో మార్పు రావాలన్నారు. మీ పిల్లలిద్దర్నీ మా పైకి ఉసిగొల్పి ఎందుకిలా చేస్తున్నారని ప్రశ్నించారు. తాము ఎవరినో నిందించుకుంటూ కాలం గడపడం లేదని... ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వెళు తున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖరరెడ్డి రిప్రజెంటేషన్ ఇచ్చి సమస్యలపై చర్చించే వారని, వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు చంద్రబాబు కూడా అదే తరహాలో ప్రభుత్వానికి సూచనలు చేశారన్నారు. లోపాలను సరిదిద్దుకోవాలని ప్రతిపక్షాలు చెప్పాలన్నారు. కానీ వారు సభకే రావడం లేదన్నారు. ఈ నెల 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని, దీనికి సంబంధించి ఏమైనా సూచనలు ఉంటే అక్కడ చెప్పాలన్నారు.కాగా, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంటి నిర్మాణానికి ప్రతి పేదవాడికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తున్నట్లు చెప్పారు. ఆత్మగౌరవంతో బతకాలనేది పేదల కల అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్ ను ఇవాళ సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "రోటీ, కపడా, ఔర్ మకాన్ అనేది ఇందిరమ్మ నినాదమన్నారు. ఇల్లు, వ్యసాయ భూమిని ప్రజలు ఆత్మగౌరవంగా భావిస్తామని పేర్కొన్నారు. అందుకే



ఇందిరాగాంధీ దశాబ్దాల క్రితమే ఇళ్లు, భూపంపిణీ పథకాలను ప్రారంభించారని గుర్తు చేశారు. దేశంలో గుడి లేని ఊరు ఉండొచ్చు కానీ.. ఇందిరమ్మ కాలనీ లేని ఊరు లేదన్నారు.రూ.10వేలతో ప్రారంభమైన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇవాళ రూ.5లక్షలకు చేరుకుందన్నారు రేవంత్. ఇంటి నిర్మాణానికి ప్రతి పేదవాడికి రూ.5లక్షల ఆర్థిక సాయం చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన వారికే ప్రభుత్వ ఇల్లు చెందాల నేది ఈ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. గతంలో కేసీఆర్ రద్దు చేసిన

మిగతా 2లో

## మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఏపీ ప్రభుత్వం, గూగుల్ మధ్య కీలక ఒప్పందం

- టెక్నాలజీ అందిపుచ్చుకోవడంలో ఏపీ కీలక ముందుడుగు
- నారా లోకేశ్ చొరవతో రాష్ట్రానికి మరింత మెరుగైన ఏఐ సాంకేతికత
- ముందుకొచ్చిన గూగుల్ కుదిరిన ఎంవోయూ
- ఈజ్ ఆఫ్ లివింగ్ మా ప్రభుత్వ లక్ష్యం: మంత్రి నారా లోకేశ్
- చంద్రబాబు ఆలోచనల అమలుకు దోహదం: గూగుల్ మ్యాప్స్ జీఎం రమణి




**అమరావతి:** ఎఐ రంగంలో అధునాతన ఆవిష్కరణల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య కీలక ఒప్పందం జరిగింది. రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టిజి శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో గూగుల్ మ్యాప్స్ ఇండియా జనరల్ మేనేజర్ లలితా రమణి, ఎపి రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ మధ్య అమరావతిలోని సచివాలయంలో నేడు అవగాహన ఒప్పందం కుదిరింది. ఒప్పందపత్రాలపై ఇరువర్గాల ప్రతినిథులు సంతకాలు చేశారు.ఈ ఒప్పందం ప్రకారం అంతర్జాతీయంగా ఎఐ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ లోని పాఠశాలలు, కళాశాలల్లో గూగుల్ సంస్థ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. దీంతోపాటు స్టార్టప్ లు, సాంప్రదాయ పరిశ్రమలు, చిన్న వ్యాపార సంస్థలకు అవసరమైన ఎఐ ఆధారిత సేవల కోసం శిక్షణ కార్యక్రమాలను చేపడుతుంది. ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ సుస్థిరత వంటి కీలకమైన అంశాల్లో ఎఐ & ఎంఎల్ సొల్యూషన్స్ ను ఏకీకృతం చేయడానికి గూగుల్ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సహకరిస్తుంది. ఎఐ ఆధారిత వ్యవస్థలో ఆర్థిక వృద్ధి చెందడానికి అవసరమైన శిక్షణ, వనరులను యువతకు అందించడం ద్వారా నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడం, డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి గూగుల్

మిగతా 2లో

## మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణం స్వీకారం..



**ముంబయి :** మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు దేవేంద్ర ఫడ్నవిస్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ బాధ్యతలను అందుకోవడం ఆయనకు ఇది మూడోసారి. తొలి విడతలో పూర్తికాలం పాటు ముఖ్యమంత్రిగా పని చేశారు. రెండో విడతలో అయిదు రోజులు మాత్రమే ఈ హెూదాలో కొనసాగారు. ఇప్పుడు మూడోసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని అధిష్ఠించారు. మహాయుటి కూటమి నేతలు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణం చేశారు. ముంబై ఆజాద్ మైదాన్‌లో ఏర్పాటు చేసిన

మిగతా 2లో

## పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్.. మంత్రి నాదెండ్ల



**విశాఖపట్నం :** పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల జాయింట్ కలెక్టర్లు, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల అధికారులతో మంత్రి ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులకు మంత్రి నాదెండ్ల కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా రేషన్ బియ్యం విషయంలో అక్రమాలపై ఎట్టిపరిస్థితుల్లో వెనక్కి తగ్గొద్దని అధికారులను సూచించారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై నేర తీవ్రతను బట్టి పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. 6(ఏ) కేసులు, సీజ్ చేసే విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టం చేశారు. అలాగే జిల్లాల్లో ధాన్యం సేకరణ, సమస్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇక ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 1.61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## తల తాకట్టు పెట్టి అయినా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

### - మంత్రి పొంగులేటి



**హైదరాబాద్:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకపోయినా ఇచ్చిన హామీ మేరకు తల తాకట్టు పెట్టి అయినా అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పేదవాడు అయితే చాలు.. పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని పేర్కొన్నారు.. హైదరాబాద్ కలెక్టరేట్ లో ఇవాళ జరిగిన ఒక కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా

మిగతా 2లో



2

## సూట్ కేసులు మీకు కేసులు మాకా : రేవంత్ పై విరుచుకుపడ్డ కెటిఆర్...

## అడిగితే అరెస్టులు, ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు: హరీశ్ రావు



2




2లో

## పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అంశంలో హైకోర్టు కీలక ఆదేశాలు

## జగన్‌పై చర్యలు తీసుకోండి - ఎసిబికి షర్మిల ఫిర్యాదు



2

# తెలంగాణ తల్లి విగ్రహ విష్కరణకు
# కేసీఆర్‌ను ఆహ్వానిస్తాం: రేవంత్ రెడ్డి

గృహ నిర్మాణ శాఖను పునరుద్ధరించామని అంటూ.. తొలి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి పరిపాలన అనుమతులు ఇచ్చాం" అని రేవంత్ అన్నారు.కాగా, ఇందిరమ్మ ఇళ్ల పథకం మొబైల్ యాప్ ద్వారా శుక్రవారం నుంచి లబ్ధిదారుల పేర్లను నమోదు చేయనున్నారు. ప్రతి మండల కేంద్రంలో మోడల్ హౌస్ ఏర్పాటు చేయను న్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేయనున్నారు. నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ట్రాన్స్ జెండర్లకు తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. గ్రామసభల్లో ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హుల ఎంపిక చేయనున్నారు.ప్రభుత్వానికి విపక్షాలు సూచనలు ఇచ్చే సంప్రదాయం గతంలో ఉండేదని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. ఆ సంప్రదాయాన్ని ఇప్పుడు దెబ్బతీస్తున్నారన్నారు. పాలక, ప్రతిపక్షాలు శత్రుపక్షాలు అన్నట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. పాలక, ప్రతిపక్షాలు కలిస్తేనే ప్రభుత్వమని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో ఇరుపక్షాలకు సమాన ప్రాధాన్యం ఉంటుందన్నారు. పెద్దమనిషిగా కేసీఆర్ సూచనలు చేయాలని హితవుపలికారు. "మాకేమీ భేషజాలు లేవు.. పాలక పక్షాన్ని ప్రశ్నించండి. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలి. అవసరమైన సూచనలు చేయాలి" అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

దేశంలో గుడి లేని ఊరు ఉండొచ్చు కానీ ఇందిరమ్మ కాలనీ లేని ఊరు లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పది వేల రూపాయాలతో ప్రారంభమైన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇవాళ రూ.5 లక్షలకు చేరుకుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన మొబైల్ యాప్‌ను సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఇంటి నిర్మాణానికి ప్రతి పేదవాడికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నామని, ఆత్మగౌరవంతో బతకాలనేది పేదల కల అని, రోటీ, కపడా, ఔమర్ మకాన్ అనేది ఇందిరమ్మ నినాదం అని, ఇల్లు, వ్యవసాయ భూమిని ఆత్మగౌరవంగా భావిస్తారని, అందుకే ఇందిరాగాంధీ దశాబ్దాల క్రితమే ఇళ్లు, భూపంపిణీ పథకాలను ప్రారంభించారని, అర్హులైన వారికే ప్రభుత్వ ఇల్లు చెందాలనేది ఈ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.గతంలో కెసిఆర్ రద్దు చేసి గృహనిర్మాణశాఖను పునరుద్ధరించామన్నారు.

రేపటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు. ప్రతీ మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌజ్ ఉంటుందని, మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తామన్నారు. నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ట్రాన్స్ జెండర్లకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. గ్రామ సభలో ఇందిరమ్మ కమిటీలు ద్వారా అర్హుల ఎంపిక చేస్తామన్నారు.

# మంత్రి నారా లోకేశ్ సమక్షంలో
# ఏపీ ప్రభుత్వం, గూగుల్ మధ్య కీలక ఒప్పందం

సంస్థ సహకారాన్ని అందిస్తుంది. దీంతోపాటు ఏఐ రంగంలో అధునాతన ఆవిష్కరణలు, స్టార్టప్ ఎకో సిస్టమ్ ఏర్పాటుకు గూగుల్ సంస్థ సహకారాన్ని అందిస్తుంది. ఎంఓయు సందర్భంగా అమరావతి సెక్రటేరియట్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఈడిబి సిఇఓ సాయికాంత్ వర్మ, ఆర్టీజిఎస్ సీఈఓ దినేష్ కుమార్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఎపి ప్రభుత్వ ఇన్వెస్టిమెంట్స్ విభాగం ఉన్నతాధికారి యువరాజ్ పాల్గొన్నారు.ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన తొలి అడుగు వేసింది. ఏఐ రంగంలో అధునాతన ఆవిష్కరణల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టిజీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో గూగుల్ మ్యాప్స్ ఇండియా జనరల్ మేనేజర్ లలితా రమణి, ఏపీ రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ సచివాలయంలో ఎంవోయూ కుదుర్చుకున్నారు.(ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... ఈజ్ ఆఫ్ లివింగ్ తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. దైనందిన జీవితంలో ప్రజలు తమకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్లు, సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారికి అందుబాటులో ఉండే సెల్ ఫోన్ వంటి సాధనం ద్వారా ఆయా సేవలను అందుబాటులోకి తేవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. యువతకు ఏఐ ఆధారిత భవిష్యత్ అవకాశాలను కల్పించేందుకు గూగుల్ సంస్థ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని తెలిపారు. గూగుల్ తో తాము చేసుకున్న ఒప్పందం ద్వారా ఏఐ రంగంలో ఆంధ్రప్రదేశ్ దూసుకుపోవడంతోపాటు యువతకు అంతర్జాతీయస్థాయి నైపుణ్య శిక్షణ లభిస్తుందని, తద్వారా అపారమైన అవకాశాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

పరిపాలన వ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ను ఉపయోగించడం ద్వారా ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందించాలన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనా విధానానికి అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకుంటున్నామని గూగుల్ మ్యాప్స్ జనరల్ మేనేజర్ లలితా రమణి తెలిపారు.

తాము ఏపీ ప్రభుత్వంతో కలిసి చేపట్టే కార్యక్రమాలు భవిష్యత్తు ఏఐ ఆధారిత సేవల్లో సాధికారిత సాధించడానికి ఆలంబనగా నిలుస్తాయని అన్నారు. ఏఐ ద్వారా సమాజానికి సానుకూల ప్రయోజనాలను పెంచడానికి కట్టుబడి ఉంది.

### తల తాకట్టు పెట్టి అయినా పేదలకు
## ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ప్రతి పేదవాడికి సొంతిల్లు అనేది ఒక డ్రీమ్.. ఈరోజు ఇళ్లు పొందిన లబ్ధిదారుల ఆనందం చూస్తుంటే ఇంతకంటే మంచి కార్యక్రమం ఉండదనిపిస్తో ందన్నారు. మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామని తెలిపారు. ప్రతి గ్రామానికి అధికారులు వచ్చి అర్హుల వివరాలు సేకరిస్తారని.. ఎలాంటి పైరవీలు లేకుండా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయి స్తామని స్పష్టం చేశారు.

ఇంటి స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణా నికి రూ.5 లక్షల ఇస్తామని తెలిపారు. లబ్దిదారుల వివరాల నమోదుకు యాప్ ప్రారంభించామని వెల్లడించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు.

## అడిగితే అరెస్టులు, ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు: హరీశ్ రావు

**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్ కు వెళ్తే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై ఉల్టా కేసు బనాయించారని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీశ్ రావు మండిపడ్డారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా..? ఎమర్జెన్సీ పాలనా? అని నిలదీశారు. ఉదయాన్నే పదుల సంఖ్యలో పోలీసులు ఎమ్మెల్యే ఇంటి మీదకు వచ్చి అక్రమ అరెస్టు చేసే ప్రయత్నం చేశారని దుయ్యబట్టారు. ఈ దుర్మార్గాన్ని ప్రశ్నిస్తే తన, బి ఆర్ ఎస్ నాయకులపై దుర్మార్గంగా ప్రవర్తించారని ధ్వజమెత్తారు. అక్రమంగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కి తరలిస్తున్నారని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. అడిగితే అరెస్టులు, ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులా? అని ప్రశ్నించారు.

ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ రాక్షస పాలన కొనసాగిస్తున్నారని హరీశ్ రావు ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి పిట్ట బెదిరింపులకు, అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తెలంగాణ సమాజమే రేవంత్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతుందన్నారు.

## ఉస్మానియా దవాఖానకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తరలింపు..!



బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు గురువారం రాత్రి ఉస్మానియా దవాఖానకు తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత కౌశిక్ రెడ్డిని న్యాయమూర్తి ఎదుట హాజరు పరుస్తారు.

బుధవారం బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది విధులకు ఆటంకం కలిగించారని కౌశిక్ రెడ్డిపై సీఐ రాఘవేంద్ర ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదుతో కౌశిక్ రెడ్డితోపాటు 20 మంది ఆయన అనుచరులపై కేసు నమోదు చేశారు. గురువారం ఉదయం కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు.

### పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అంశంలో
# హైకోర్టు కీలక ఆదేశాలు

- భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై నివేదిక కోరిన హైకోర్టు
- ప్రభుత్వం రెండు కమిటీలను ఏర్పాటు చేసిందన్న ఏఏజీ
- నాణ్యమైన భోజనం కోసం నిధులను 40 శాతం పెంచినట్లు చెప్పిన ఏఏజీ

**హైదరాబాద్:** పాఠశాల్లలో విద్యార్థులకు తప్పనిసరిగా ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనల్లో నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అంశంపై పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది.

భోజనం వికటించిన ఘటనల్లో ప్రభుత్వం రెండు కమిటీలను ఏర్పాటు చేసిందని ఏఏజీ హైకోర్టుకు తెలిపారు. ఈ ఘటనల్లో బాధ్యులైన వారిని ఇప్పటికే సస్పెండ్ చేసినట్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. నాణ్యమైన భోజనం అందించేందుకు ఏజెన్సీలకు చెల్లించే నిధులను 40 శాతం పెంచినట్లు తెలిపారు.

పీఎం పోషణ్ పథకంలో భాగంగా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలు ఉండాలని విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. కమిటీల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ కమిటీలు సరిగ్గా పని చేసేలా ఆదేశించాలని కోర్టును కోరారు. తదుపరి విచారణను కోర్టు 6 వారాలకు వాయిదా వేసింది.

# మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణం స్వీకారం..

కార్యక్రమంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ, ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల ముఖ్యమంత్రులు యోగి ఆదిత్యనాథ్ (ఉత్తరప్రదేశ్), భజన్ లాల్ శర్మ (రాజస్థాన్), మోహన్ యాదవ్ (మధ్యప్రదేశ్), విష్ణు దేవ్ సాయ్ (ఛత్తీస్‌గఢ్), ప్రమోద్ సావంత్ (గోవా), హిమంత బిశ్వ శర్మ (అస్సాం), మోహన్ చరణ్ మాఝీ (ఒడిశా), భూపేంద్ర పటేల్ (గుజరాత్), చంద్రబాబు నాయుడు (ఏపీ), నితీష్ కుమార్ (బిహార్), పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు. మూడోసారి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణం చేశారు. డిప్యూటీ ముఖ్యమంత్రులుగా షిండే , అజిత్‌పవార్ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు. ఏపీ సీఎం చంద్రబాబు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ మూడోసారి ప్రమాణం చేశారు. ముంబై ఆజాద్ మైదాన్‌లో కలర్‌ఫుల్‌గా ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ప్రధాని మోదీ , కేంద్రమంత్రులు అమిత్‌షా , రాజ్‌నాథ్ సింగ్, శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో పాటు హేమాహేమీలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. దీంతో మహారాష్ట్రలో గత రెండు వారాలుగా నెలకొన్న సస్పెన్స్‌కు తెరపడింది. మహారాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ సీఎంతో పాటు ఇద్దరు డిప్యూటీ సీఎంలతో ప్రమాణం చేయించారు. మహాయుతి నేతలను ప్రధాని మోదీ అభినందించారు. ఫడ్నవీస్ కేబినెట్‌లో ఉపముఖ్యమంత్రులుగా ఏక్‌నాథ్‌షిండే , అజిత్‌పవార్ ప్రమాణం చేశారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఏపీ సీఎం చంద్రబాబు కూడా ప్రమాణస్వీకారానికి హాజరయ్యారు. ప్రముఖ వ్యాపారవేత్తలు , బాలీవుడ్ స్టార్స్‌తో పాటు మాజీ క్రికెటర్ సచిన్ కూడా సతీసమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలీవుడ్ స్టార్స్ షారుఖ్‌ఖాన్ , సల్మాన్‌ఖాన్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.రణబీర్‌కపూర్, సంజయ్‌దత్ కూడా పాల్గొన్నారు.మహాయుతి కూటమి ఐక్యతను సూచిస్తూ ఫడ్నవీస్ , షిండే , అజిత్‌పవార్ ఒకేసారి వేదిక మీదకు విచ్చేశారు. దాదాపు 50 వేల మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో 288 స్థానాల్లో 230 స్థానాల్లో మహాయుతి కూటమి ఘనవిజయం సాధించింది. ఏక్‌నాథ్‌షిండే డిప్యూటీ సీఎం పదవిని చేపడుతారా ? లేదా ? అన్న విషయంపై చివరి వరకు ఉత్కంఠ కొనసాగింది. అయితే డిప్యూటీ సీఎంగా ప్రమాణం చేసిన తరువాత షిండే ప్రధాని మోదీ ఆశీర్వాదాలు తీసుకున్నారు.

## దారుణం.. స్కూల్‌లో విద్యార్థుల మధ్య ఫైటింగ్.. ఒకరు మృతి

**ఢిల్లీ :** ఒక స్కూల్‌లో విద్యార్థుల మధ్య తలెత్తిన చిన్న వివాదం ఒకరి ప్రాణం పోయేలా చేసింది. విద్యార్థుల మధ్య తలెత్తిన ఈ ఘర్షణలో ఒక విద్యార్థి మరణించాడు. దర్యాప్తు చేసిన పోలీసులు ఒక విద్యార్థిని అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీలోని చిన్మయ విద్యాలయంలో మార్నింగ్ ప్రేయర్ సమయంలో ఆరో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థుల మధ్య గొడవ తలెత్తిం ది. దీంతో ఇరువురు స్వల్పంగా కొట్టుకున్నారు. ఈ సంఘటనలో 12 ఏళ్ల ప్రిన్స్ అస్వస్థతకు గురై మరణించాడు. అప్పటికే అతన్ని ఆస్పత్రికి తరలించగా ఆ బాలుడికి మూర్ఛ సంబంధిత సమస్య ఉండి ఉంటుందని వైద్యులు అనుమానిస్తున్నారు. విద్యార్థి మృతిపై తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, ఈ



ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. స్కూల్‌లోని సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు.

## సూట్ కేసులు మీకు కేసులు మాకా : రేవంత్ పై విరుచుకుపడ్డ కెటిఆర్...

**హైదరాబాద్ :** సూటుకేసులు మీకు .. అరెస్టులు మాకు అంటూ రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విరుచుకుపడ్డారు.. మాజీ మంత్రులు హరీశ్ రావు,జగదీశ్ రెడ్డిలతో పాటు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిలను నేటి ఉదయం అరెస్ట్ చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈ మేరకు ఆయన ఎక్స్ ఖాతాలో ట్విట్ చేశారు.. ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులుపార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు పాలనలో లోపాలను గుర్తు చేస్తే కేసులు అంటూ ఆగ్రహించారు కేటీఆర్. గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు ప్రభుత్వం లాక్కుంటున్న భూములపై ఎదిరిస్తే కేసులు అంటూ ఆగ్రహించారు.ప్రభుత్వం కూల్చుతున్న ఇండ్లకు అడ్డొస్తే కేసులు ప్రభుత్వంలోని వ్యవస్థలను వాడుకుని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే కేసుల ప్రజలపై కేసులు.. ప్రజాప్రతినిధులపై కేసులు కేసులు .. కేసులు .. కేసులు కాసులు మీకు - కేసులు మాకు అంటూ ఫైర్ అయ్యారు. సూటుకేసులు మీకు .. అరెస్టులు మాకు అన్నారు. మాజీ మంత్రులు మా నాయకులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి లతో పాటు మా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,నాయకుల అరెస్ట్ లు అప్రజాస్వామికం..తక్షణం విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. జాగో తెలంగాణ జాగో అంటూ నినాదించారు కేటీఆర్.

**కేరళ వెళ్లిన కెటిఆర్..** తెలంగాణలో బీఆర్ఎస్ నేతల అరెస్ట్ అవుతున్న తరుణంలోనే నేటి ఉదయం కెటిఆర్ కొచ్చికి వెళ్లారు. కేరళలోని కొచ్చిలో జరుగుతున్న టైకాన్ కేరళ 2024 కార్యక్రమంలో పాల్గొనేందుకు విమానంలో అక్కడికి చేరుకున్నారు.. . దీంతో బీఆర్ఎస్ నేత కౌశిక్ రెడ్డి ఇంటికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంటికి వెళ్లలేకపోయారు. కానీ తెలంగాణలో బీఆర్ఎస్ నేతల అరెస్ట్ పై స్పందించిన కెటిఆర్ వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## జగన్ పై చర్యలు తీసుకోండి - ఎసిబికి షర్మిల ఫిర్యాదు

**విజయవాడ :** ప్రముఖ పారిశ్రామికవేత్త అదాని నుంచి లంచం తీసుకున్నారనే ఆరోపణల నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల నేరుగా ఎసిబిని ఆశ్రయించారు.. విజయవాడలోని ఎసిబి కార్యాలయానికి వెళ్లిన ఆమె జగన్ పై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు%ౌ% అదానీ కంపెనీ నుంచి రూ.1750 కోట్ల లంచం తీసుకున్న జగన్‌పై విచారణ చేయాలని నేడు అధికారులకు వినతిపత్రం అందజేశారు . అమెరికా దర్యాప్తు సంస్థలే జగన్ స్కామ్ గురించి బయటపెడితే.. చంద్రబాబు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు షర్మిల. టీడీపీ బోను నుంచి ఏసీబీని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు . అదానీతో జరిగిన విద్యుత్ ఒప్పందాల్లో రూ. 1750 కోట్ల మేర ముడుపులు అందుకున్నట్టు అమెరికా దర్యాప్తు సంస్థ చెప్తోందని తెలిపారు. అయితే జగన్ తన పేరు ఎక్కడైనా ఉందా తెలివిగా మాట్లాడుతున్నారు. 2021లో అప్పటి సీఎం అంటే జగన్ కాక మరెవరు..? అంటూ ఎదురు ప్రశ్నించారు..

టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదానీ డీల్ పెద్ద కుంభకోణం అని ఆందోళన చేసిందని గుర్తు చేశారు.. పెద్ద ఎత్తున ముడుపులు అందాయని నేటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపణలు చేశారన్నారు. దీనిపై ఆయన . కోర్టుకు సైతం వెళ్లారని, . మరి ఇప్పుడు మీరు అధికారంలో ఉండి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ? ఎందుకు మౌనంగా ఉన్నారు ? అంటూ ప్రశ్నలు కురిపించారు షర్మిల ..అదానీకి చంద్రబాబు భయపడుతున్నారా..? అంటూ అనుమానాలు వ్యక్తం చేశారు. ఆ ఒప్పందం రద్దులో ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు..? అంటూ చంద్రబాబు ను ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు ఒప్పందాలను జగన్ చాలా తేలిగ్గా రద్దు చేశారని,. జగన్ ఒప్పందాలను చంద్రబాబు ఎందుకు రద్దు చేయడం లేదన్నారు.

## సముద్రంలో చిక్కుకున్న 12 మందిని కాపాడిన భారత నౌకాదళం..



అరేబియా సముద్రంలో మునిగిపోయిన నౌకలోని 12 మందిని.. భారత్, పాకిస్థాన్ తీర ప్రాంత రక్షణ బలగాలు సంయుక్తంగా కాపాడాయి. ఈనెల 4న భారత్‌కు చెందిన అల్ పిరాన్ పిర్ అనే నౌక.. పోర్ బందర్ నుంచి ఇరాన్ వెళ్తుండగా బలమైన అలల తీవ్రతకు అరేబియా సముద్రంలో భారతీయ జలాలకు అవతల మునిగిపోయింది. నౌక మునిగిపోయేలోపే అందులో ఉన్న సిబ్బంది.. పడవ సాయంతో బయటపడ్డారు. సముద్రం మధ్యలో చిక్కుకున్న వారిని తీరప్రాంత రక్షణ దళాలు కాపాడాయి. డిసెంబర్ 4న భారత్‌కు చెందిన అల్ పిరాన్ పిర్ అనే నౌక. పోర్ బందర్ నుంచి ఇరాన్ వెళ్తుండగా బలమైన అలల తీవ్రతకు అరేబియా సముద్రంలో. భారతీయ జలాలకు అవతల మునిగిపోయింది. ఆ ప్రాంతం పాకిస్థాన్ పరిధిలో ఉంది. నౌక మునిగిపోయేలోపే అందులో ఉన్న సిబ్బంది..చిన్న పడవ సాయంతో బయటపడ్డారు. చిన్నపడవలో సముద్రం మధ్యలో చిక్కుకున్న సిబ్బంది సాయం కోసం పంపిన సందేశం ముంబయిలోని మేరిటైమ్ సెక్యూరిటీ సెంటర్- M.C.C.కు చేరింది. దీంతో కోస్ట్ గార్డును M.C.C. అప్రమత్తం చేసింది.

## గచ్చిబౌలి పీఎస్ వద్ద బీఆర్ఎస్ ఆందోళనల.. ఎమ్మెల్యేలు సహా నేతల అరెస్ట్



**హైదరాబాద్ :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును విడుదల చేయాలంటూ బీఆర్ఎస్ నేతలు బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్నారు. ఈ క్రమంలో ఠాణా ఎదుట భైఠాయించిన ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నేతలు ఒంటేరు ప్రతాప్‌రెడ్డి, క్రాంతి కిరణ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటి వద్ద హరీశ్‌రావును పోలీసులు అరెస్ట్ చేసి గచ్చిబౌలి స్టేషన్‌కు చేరుకున్నారు. ఇప్పటి వరకు ఆయనను పోలీసులు విడుదల చేయలేదు. హరీశ్‌రావు అరెస్టు విషయం తెలుసుకున్న నేతలతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు గచ్చిబౌలి స్టేషన్‌కు చేరుకున్నారు. వెంటనే హరీశ్‌రావును విడుదల చేయాలంటూ ఆందోళన చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్‌కు వ్యతిరేకంగా నినదించారు. పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావును ఎందుకు అరెస్ట్ చేశారంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతల ఆందోళనతో గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ వద్ద పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఎమ్మెల్సీ కవిత సైతం పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని నేతలను పరామర్శించారు.ప్రభుత్వ తీరును ఎండగట్టారు. మరో వైపు రాత్రి అవుతున్నా విడుదల చేయకపోవడంతో పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి సహా పలువురు కీలక నేతలు గచ్చిబౌలి పీఎస్‌కు చేరుకున్నారు. పోలీసుల తీరును నిరసిస్తూ స్టేషన్ ఎదుటనే ఆందోళన చేపట్టారు. పోలీసుల మాజీ మంత్రిని విడుదల చేయకుండా.. ఆందోళన చేస్తున్న నేతలను అరెస్టు చేశారు. వారిని ఎక్కడికి తరలిస్తున్నారన్న సమాచారం తెలియరాలేదు. మరో వైపు కౌశిక్‌రెడ్డిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. ఇప్పటి వరకు కౌశిక్‌రెడ్డిని కోర్టుకు తరలించలేదు. అరెస్టుపై ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదంటూ బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆయన బీఆర్ఎస్ నేతలతో కలిసి పీఎస్ ఎదుట భైఠాయించారు. కౌశిక్‌రెడ్డి అరెస్ట్ అక్రమమని అన్నారు. అరెస్టుపై సమాచారం ఇవ్వడం లేదని.. కోర్టుకు పంపకుండా విచారణ పేరిట సమయాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. మరో వైపు కౌశిక్‌రెడ్డి న్యాయవాదులు ఆయనను కలిసేందుకు వెళ్లగా.. పోలీసులు అనుమతించలేదు.

## మహాలక్ష్మి పథకంతో మహిళలకు కోట్ల రూపాయల ఆదా

### - జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 05 :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు కోట్లాది రూపాయలు ఆదా చేసుకున్నారని జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచంద్ర అన్నారు.ప్రజా పాలన విజయో త్సవాల్లో భాగంగా ములుగు బస్టాండ్ లో నిర్వహించిన కార్యక్రమానికి వరంగల్ 2 డిపో మేనేజర్ జోష్ణ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయడానికి మహాలక్ష్మి పథకం అమలు చేశామని, ఇప్పటి వరకు 114.34 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం వినియోగించు కోవడం ద్వారా 3856.40 కోట్ల రవాణా చార్జీలను ఆదా చేసుకున్నారని అన్నారు.రాష్ట్ర పంచా యితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చోరోవతో ఏటూర్ నాగారంలో బస్ డిపో మంజూరు కావడమే కాకుండా ములుగు జిల్లా కేంద్రంలో రెండు కోట్ల రూపాయ లతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని అన్నారు. మంగపేట మండల కేంద్రంలో బస్ స్టాండ్ నిర్మాణ పనులు ప్రారంభం అయ్యా యని, రాష్ట్రంలోని మహిళలు ఉచిత బస్సు ప్రయాణం ను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నా రు.

## డీసీఎం డ్రైవర్ కార్మికునికి న్యాయం చేసిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు



**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) డిసెంబర్ 05 :**మేడ్చల్ మండలంలోని బిగ్ బాస్కెట్ కండ్లకోయ ఏరియాలో డీసీఎం ఓనర్ దశరథ్ రెడ్డి దగ్గర డ్రైవర్ గా బాబా ఖాన్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది. డీసీఎం ఓనర్ కావాలని ఏదో రకంగా కారణం లేకుండా డ్రైవర్ బాబా ఖాన్ ని తీసివేయడం జరిగింది. డీసీఎం ఓనర్ దశరథ్ రెడ్డి, డ్రైవర్ కి అక్టోబర్ నెల, వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ ని ఏదోరకంగా ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన డీసీఎం ఓనర్ దశరథ్ రెడ్డి దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావల సిన వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్ కి అక్టోబర్ ఒక నెల వేతనం 22,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది.డ్రైవర్ ఎం.డి బాబా ఖాన్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక వికాసంతో పాటు మానసిక వికాసానికి తోడ్పడుతుంది

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) డిసెంబర్ 05 :**జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానం లో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా జిల్లా క్రీడల అధికారి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమము లో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తో కలసి క్రికెట్ టాస్ వేసి క్రికెట్ మ్యాచ్నీ ప్రారంభించినారు. కలేక్టర్ క్రీడాకారుల తో కలసి క్రికెట్ ఆడి అలరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఈ నెల 1వ తేది నుండి 8 వ తేది వరకు క్రీడలు నిర్వహించడం జరుగుతుం దని అందులో భాగంగా గురువారం ప్రజా ప్రతినిధులకు, అధికారులకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. క్రీడలు శారీరక వికాసంతో పాటు మానసిక వికాసానికి తోడ్పడి ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల పట్ల ప్రత్యేక ఆసక్తిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి తమదైన శైలిలో ప్రతిభా సామర్థ్యాన్ని ప్రదర్శించడం గొప్ప విషయంగా కొనియా డారు. సీఎం కప్ పోటీలు గ్రామపంచాయితీ ల పరిధిలో 7, 8 వ తేదిలలో , మండల పరిధిలో 10 నుండి 12 వరకు, జిల్లా పరిధిలో 16 నుండి 21 వరకు నిర్వహించ డం జరుగుతుందని సీఎం కప్ 2024 లో పాల్గొనదలచిన క్రీడాకారులు ఆన్ లైన్ రెజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలిపారు.అనంతరం కలెక్టర్ మోడల్ స్కూల్ బండార్ పల్లి లో కబడ్డీ మరియు ఏటూర్ నాగారం లో హ్యాండ్ బాల్ క్రీడలలో తంగేడు మైదానం లో క్రికెట్ లో గెలుపొం దిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి ఇంచార్జ్ తుల రవి, క్రికెట్ కొచ్ ఇన్చార్జి సందీప్ పైడిమల్ల, కబడ్డీ కోచ్ పి.జనార్దన్, హ్యాండ్ బాల్ కోచ్ కుమార స్వామి, ఉద్యోగస్తులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నవచేతన విజ్ఞాన సమితి సంచార పుస్తకాలయం ప్రదర్శన ప్రారంభోత్సవం






**మెట్ పల్లి (మన వెలుగు) డిసెంబర్ 05 :**జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణం లోని పోలీస్ స్టేషన్ వద్ద నవచేతన విజ్ఞాన సమితి ప్రజాపక్షం దినపత్రిక వారి సంచార పుస్తకాలయం ప్రదర్శనను నవ చైతన్య విజ్ఞాన సమితి సంస్థ ఆదేశాల మేరకు ప్రజాపక్షం దినపత్రిక మెట్ పల్లి ఇంచార్జ్ , ఆర్.సి.రిపోర్టర్ మహమ్మద్ వసీం ఆధ్వ ర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి, ప్రెస్ క్లబ్, టీడబ్ల్యూ ఐజెయు అధ్యక్షులు గోరుమంతుల నరేందర్,జిల్లా సీనియర్ పాత్రికేయులు అలలా శంకర్, షౌకత అల్లి, తో కలిసి నవచేతన విజ్ఞాన సమితి సంచార పుస్తకాలయం ను ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మమ్మల్ని ఆహ్వానించిన ప్రజాపక్షం రిపోర్టర్ మహమ్మద్ వసీం ని అభినందిస్తున్నామని పుస్తకాలు చదవడం వల్ల కొత్త విషయాలు తెలుసుకోవచ్చని కావున ప్రతి ఒక్కరు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాల న్నారు. ప్రపంచానికి సంబంధించిన, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన, జ్ఞానానికి సంబందించిన, చైతన్యానికి సంబందించిన అన్నిటికి మూలాధారం ఒక పుస్తకమే కాబట్టి ప్రతీఒక్కరూ పుస్తకాలు చదవాలని కోరారు. పుస్తకాలు చదవడం ద్వారా ప్రపంచ విజ్ఞానం తెలుసు కోవచ్చని, పుస్తకాలు ప్రతి మనిషిని ఉత్తమంగా తీర్చిదిద్దు తాయని, ప్రపంచ విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని, మంచి నడవడికని నేర్పుతాయన్నారు.ఈ మధ్యకాలంలో ప్రజలు సెల్ఫోన్ మోజులో పడి పుస్తకాలు చదవడంలో చాలా వెనుకబడి పోతున్నారని, వాస్తవంగా ఒక సెల్ఫోన్లో 30 శాతం సమాచారం మాత్రమే ఉంటుందని, పుస్తకంలో 100 శాతం సమాచారం ఉంటుదన్నారు. ప్రజలకు, పాఠకు లకు వినోదానికి, విజ్ఞానానికి ఎంతగానో ఉపయోగపడే పుస్తకా లు ఎక్కడికో దూరప్రాంతాలకు వెళ్లి తెచ్చుకునే ఇబ్బంది కలగకుండా మన కోరుట్ల పట్టణానికి విచ్చేసి మనకు కావాల్సిన పుస్తకాలను పాఠకులకు అందిస్తున్నందుకు నవచేతన విజ్ఞాన సమితి వారిని అభినందిస్తున్నామ న్నారు.ఈ సందర్భంగా నవచేతన విజ్ఞాన సమితి సంచార పుస్తకాలయంలో విజ్ఞానం, వినోదం, సైన్స్, సాహిత్యం, బాలల కథలు, నవలలు, గణితం, ఆధ్యాత్మికం, పర్సనాలిటీ, సాంకేతికత, సామాజిక శాఖలకు చెందిన పుస్తకాలు పిల్లలకు, పెద్దలకు ప్రతీఒక్కరికీ ఎంతగానో విజ్ఞానాన్ని అందించే పుస్తకాలు లభిస్తాయన్నారు. ఈ నెల నవంబర్ 29 నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు ఇక్కడే మన మెట్ పల్లి పట్టణంలో ప్రజలకు అందుబాటులో ఉంటుందని,ఈ అవకాశాన్ని ప్రజలు అందరూ వినియోగిం చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నవచేతన సంచార పుస్తకాలయం ప్రదర్శనను ప్రారంభించిన ముఖ్య అతి థులకు, అధికారులకు, నాయకులకు, మెట్ పల్లి ప్రాంత ప్రజలకు నవచేతేన విజ్ఞాన సమితి సంచార పుస్తకాలయా సిబ్బంది ఇంచార్జి సి.హెచ్. గోపాలకృష్ణ, జి.ప్రభాకర్, యాదయ్య , మెట్ పల్లి ప్రజాపక్షం రిపోర్టర్ మహమ్మద్ వసీం నవచేతన విజ్ఞాన సమితి సంస్థ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా టియు డబ్ల్యూజే ఐజేయు ఉపాధ్యక్షుడు కోటగిరి దశరథం, మహమ్మద్ షాహిద్, దాసం కిషన్, భాస్కర్, అంకితి భరత్,గట్టిపెల్లి రాజశేఖర్, జోగి శ్రీనివాస్, తారి రాజశేఖర్, అబిద్,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ జువ్వాడి కృష్ణరావు

**మెట్ పల్లి (మన వెలుగు) డిసెంబర్ 05 :**మెట్ పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. బుధవారం ఎమ్మెల్యే సంజయ్ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడిన విషయంలో తప్పేముం దని ప్రజల్లో ఉన్న నిజాన్ని నికచ్చిగా ఎమ్మెల్యే వివరిం చారని అన్నారు. సీఎంని విమర్శిస్తే ఊరుకునేది లేదని బెదిరింపు రాజకీయాలు చేస్తున్న జువ్వాడి కృష్ణారావు ప్రజల్లో మీ స్థాయి ఎంత ఇప్పటివరకు మీ మొత్తం రాజకీయాల్లో కనీసం వార్డ్ మెంబర్ గా కూడా ఎన్నిక కాలేరని ఎమ్మెల్యే సంజయ్ ని విమర్శించే స్థాయి మీది కాదని కనీసం ఎమ్మెల్యే సంజయ్ పేరు కూడా తీసే స్థాయి మీది కాదని. ప్రజాపాలనంటే ప్రశ్నిస్తే బెదిరింపుల మన రాష్ట్రంలో సీఎం బెదిరింపులు ఇక్కడ కోరుట్ల నియోజక వర్గంలో మీ బెదిరింపుల మీకు నియోజకవర్గం మీద చిత్తశుద్ధి ఉంటే గత ప్రభుత్వంలో మంజూరై పెండింగ్ లో ఉన్న మెట్ పల్లి ప్రభుత్వాసుపత్రి, పాఠశాలలు మరియు రోడ్లను పూర్తి చేసి మీకున్న చిత్తశుద్ధిని చాటుకోవలని, గడిచిన సంవత్సర కాలంలో మీరు ఎలక్షన్స్ లో ఇచ్చిన హామీలలో రైతు భరోసా, రుణమాఫీ, కళ్యాణ లక్ష్మికి తులం బంగారం, మహాలక్ష్మి పథకం, ఆసరా పెన్షన్లు ఇవే కాకుండా మీరు ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా ప్రశ్నిస్తూనే ఉంటామని మీ పిట్ట బెదిరింపులకు భయపడేది లేదని మీలా మేము పదవుల కోసం పాకులాడే వాళ్ళం కాదని ప్రజల సంక్షేమం కోసం కష్టపడి నాయకులమని. గడిచిన 10 సంవత్సరాల కాలంలో సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్ ల పంపిణిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ పాలనలో మొదటి స్థానంలో నిలిచిందని ఆ ఘనత మా బీఆర్ఎస్ నాయకులకే దక్కుతుందని నువ్వా మా నాయకులను విమర్శించేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బంగారు కాళ్ళ కిషోర్, అంగడి పురుషోత్తం, టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు నాని,మెండే రమేష్, పీసు తిరుపతి రెడ్డి, సంగం సాగర్,ఓజ్జల శ్రీనివాస్, బీఆర్ఎస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# నిరుద్యోగ కళాకారులకు న్యాయం జరిగేలా చూస్తా





### - తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) డిసెంబర్ 05 :**ప్రజాయుద్ధనౌక గద్దర్ అన్న కూతురు వెన్నెలకు తెలంగాణ సాంస్కృతి సారధి చైర్మన్గా నియమించడం హర్షించదగ్గ విషయమని కళాకారులు కొనియాడారు. రవీంద్ర భారతి వేదికగా చైర్మన్ వెన్నెలక్కను తెలంగాణ ఉద్యమ నిరుద్యో గ కళాకారుల సంఘం తరపున ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఓయూ జేఏసీ నేత కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక వహించింది కళాకారులేనని కానీ తెలంగాణ సాధించిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో కళాకారులను మోసం చేస్తూనే వచ్చిందని, 2015లో దగాపడ్డ కళాకారులు ఉద్యమాలు చేపడితే టిఆర్ఎస్ ప్రభుత్వం కుట్రపూరితంగా అప్రజాస్వామ్యంగా సభలు పెట్టకుండా అరెస్టులు చేసి కేసులు పెట్టి ఉద్యమాన్ని అణచివేసిందని భావోద్వేగంతో అన్నారు. దొర పరిపాలనను అంతం చేయడమే ధ్యేయంగా కళాకారులు పల్లె పల్లె తిరిగి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించడంలో ప్రధాన పాత్ర పోషించారని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెను ఎక్కడానికి ఎంతో దోహదం చేశారని కళాకారులను అభినందించారు. తెలం గాణ సంస్కృతిక సారధిలో ఉద్యోగం చేస్తున్నటువంటి 550 మంది కళాకారులలో 200 మంది ఫేక్ కళాకారులు డబ్బింగ్ కళాకారులు వున్నారని వారిని దుయ్యబట్టారు, గతంలో చైర్మన్గా వ్యవహరించిన వారు కళాకారులపై కక్ష సాధింపు చర్యగా ఒక జిల్లా కళాకారులను వేరే జిల్లాలో పని చేయిస్తూ వారిని చిత్రహింసలకు గురిచేసారని ఆవేదన వ్యక్తం చేశారు,రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం తప్పక కళాకారులకు న్యాయం చేస్తుందని ఉద్యోగాలు వచ్చేలా చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు అనుమోజు వెంకన్న మాట్లాడుతూ..పది సంవత్సరాలుగా ఎన్నో కష్టాలకు నష్టాలను ఎదుర్కొని ఉద్యమాన్ని నడుపుతు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు, రేవంత్ రెడ్డి సైతం మాకు ఉద్యోగాలు ఇస్తానని గతంలో చెప్పారని ఆయన తెలియజేశారు, సభకు అధ్యక్షత వహించిన నకరికంటి కిరణ్ మాట్లాడుతూ పాటే ప్రాణంగా, పాటను నమ్ముకొని బతుకుతున్న కళాకారుల జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక వెలుగులు నింపుతుందని దానికి వెన్నెలమ్మ సారధిగా వ్యవహారిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన కళాకారులు ఆటపాటలతో రవీంద్ర భారతిని ఉర్రూతలుగించారు. తరువాత కళాకారులు అందరు కలిసి వెన్నెలను ఘనంగా సత్కరించారు. సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల మాట్లాడుతూ గద్దర్ వారసురాలిగా ప్రతి కళాకారునికి నేను తప్పక న్యాయం చేస్తానని అన్నారు, ప్రభుత్వంతో మాట్లాడి మీ సాధక బాధకాలు వారికి వివరించి తప్పక మీకు న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు.పాటని నమ్ముకుని బతుకుతున్న కళాకారుల కళ్ళల్లో బాధను చూస్తుంటే నాకు ఎంతో బాధేస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజా సంస్కృతికి వన్నెతెచ్చేలా చేస్తానని ఆమె శపథం చేశారు.

# బైక్ ర్యాలీకి అనుమతి ఇవ్వక పోవడంతో బిజెపి శ్రేణుల రాస్తారోకో

**ముధోల్ (మనవెలుగు) డిసెంబర్ 05 :**కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై బైంసా లో బిజెపి శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహిస్తామంటే ప్రభుత్వం, పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో గురువారం బిజెపి నాయకులు,కార్యకర్తలు పెద్ద మొత్తంలో రాస్తారోకో చేపట్టి రహదారిపై బైఠాయించారు.ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భం గా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఉన్నామా, లేదా ఇంకా నిజాం పాలన కొనిసాగుతున్నామా అనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఉదయం నుండి మండలాల వారీగా బిజెపి శ్రేణులుర్యాలీ తీయడానికి ప్రయత్నిస్తే పోలీసులు ఫోన్ లు చేసి అడ్డుకోవడం సరికాదన్నారు. ఈ విషయమై అసెంబ్లీ లో మాట్లాడతామన్నారు. అనంతరం ప్రోగ్రాం నియోజకవ ర్గ కన్వీనర్ రాజేష్ బాబు అధికారుల తీరుపై మండిపడ్డా రు. రాస్తారోకోలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.



మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
శుక్రవారం 06 డిసెంబర్ 2024

# నూతన రామాలయ ఆలయం అంగరంగ వైభవంగా ప్రారంభం

రిపాలనను అంతం చేయడమే ధ్యేయంగా కళాకారులు పల్లె పల్లె తిరిగి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించడంలో ప్రధాన పాత్ర పోషించారని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెను ఎక్కడానికి ఎంతో దోహదం చేశారని కళాకారులను అభినందించారు. తెలం గాణ సంస్కృతిక సారధిలో ఉద్యోగం చేస్తున్నటువంటి 550 మంది కళాకారులలో 200 మంది ఫేక్ కళాకారులు డబ్బింగ్ కళాకారులు వున్నారని వారిని దుయ్యబట్టారు, గతంలో చైర్మన్గా వ్యవహరించిన వారు కళాకారులపై కక్ష సాధింపు చర్యగా ఒక జిల్లా కళాకారులను వేరే జిల్లాలో పని చేయిస్తూ వారిని చిత్రహింసలకు గురిచేసారని ఆవేదన వ్యక్తం చేశారు,రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం తప్పక కళాకారులకు న్యాయం చేస్తుందని ఉద్యోగాలు వచ్చేలా చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు అనుమోజు వెంకన్న మాట్లాడుతూ..పది సంవత్సరాలుగా ఎన్నో కష్టాలకు నష్టాలను ఎదుర్కొని ఉద్యమాన్ని నడుపుతు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు, రేవంత్ రెడ్డి సైతం మాకు ఉద్యోగాలు ఇస్తానని గతంలో చెప్పారని ఆయన తెలియజేశారు, సభకు అధ్యక్షత వహించిన నకరికంటి కిరణ్ మాట్లాడుతూ పాటే ప్రాణంగా, పాటను నమ్ముకొని బతుకుతున్న కళాకారుల జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక వెలుగులు నింపుతుందని దానికి వెన్నెలమ్మ సారధిగా వ్యవహారిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన కళాకారులు ఆటపాటలతో రవీంద్ర భారతిని ఉర్రూతలుగించారు. తరువాత కళాకారులు అందరు కలిసి వెన్నెలను ఘనంగా సత్కరించారు. సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల మాట్లాడుతూ గద్దర్ వారసురాలిగా ప్రతి కళాకారునికి నేను తప్పక న్యాయం చేస్తానని అన్నారు, ప్రభుత్వంతో మాట్లాడి మీ సాధక బాధకాలు వారికి వివరించి తప్పక మీకు



న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు.పాటని నమ్ముకుని బతుకుతున్న కళాకారుల కళ్ళల్లో బాధను చూస్తుంటే నాకు ఎంతో బాధేస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజా సంస్కృతికి వన్నెతెచ్చేలా చేస్తానని ఆమె శపథం చేశారు.

# పేద ప్రజలకు మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్





**- బిజెపి జనసభలో ఎమ్మెల్యే**

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 05 :**ఎన్నికల్లో ఇచ్చిన హామీల నెరవేర్చకుండా రేవంత్ రెడ్డి సర్కార్ పేద ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు.గురువారం కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై బిజెపి ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపుమేరకు ఈనెల 1 నుండి ఐదవ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన కార్యక్రమాలు చేపట్టామని, అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఆర్ గ్యారంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు అమలుపరచకుండా మోసం చేస్తుందన్నారు. రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు 12,000 కళ్యాణ లక్ష్మికి తులం బంగారం, ఇంటర్మీడియట్ బాలికలకు స్కూటీలు, విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి పై అసెంబ్లీలో బిజెపి ఆధ్వర్యంలో 8 మంది ఎమ్మెల్యేలు ఎండగడతామన్నారు, నియోజకవర్గం ప్రజలు, కార్యకర్తలు, నాయకులే తన బలమని, వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని, ఎవ్వరికి భయపడవద్ద న్నారు. కాంగ్రెస్ సర్కార్ బిజెపి ఎమ్మెల్యేలు చోటవున్న వివక్ష చెబుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీని కలవడం జరిగిందని వచ్చే బడ్జెట్లో నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించి, అభివృద్ధి చేస్తామన్నారు. ముధోల్ నియోజకవర్గం లో తన ఏడాది పాలనలో అనుకున్న స్థాయిలో అభివృద్ధి చేశానని, నాలుగు సంవత్సరాల్లో ప్రభుత్వం మెడలు వంచి, అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిధులు 30 కోట్ల రూపాయలతో ముధోల్ నుండి పంచ గుడికి రోడ్డు నిర్మాణం చేపడుతు న్నామని అన్నారు. తన హయాంలోనే సిరాల ప్రాజెక్టుకు 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పిప్రి ఎత్తిపోతల పథకానికి 19 కోట్ల రూపాయల నిధులతో పాటు, కనకాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 1500 ఎకరాలకు అదనంగా సాగునీరు అందిం చడం జరుగుతుందన్నారు. గడ్డేన్న వాగు ప్రాజెక్టు ద్వారా గతంలో లేని విధంగా అదనపు గ్రామాలకు సాగునీరుస్తు న్నామన్నారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో 30 డాక్టర్ల నియమించి ఐసియూ ఏర్పాటు చేశామన్నారు. అంతకు ముందు ప్రోగ్రాం కమిటీ నియోజకవర్గ కన్వీనర్ రాజేష్ బాబు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ,చార్జి షీట్ ను చదివి వినిపించారు. మహిళలు, రైతులు, విద్యార్థులు ప్రభుత్వం తమకు చేస్తున్న అన్యాయాన్ని సభలో వినిపించారు.

**జనసభ విజయవంతం...**

ప్రభుత్వ వైఫల్యాలపై ఎండగడుతూ చేపట్టిన జనసభ విజయవంతమైంది. మండలాల నుండి పెద్ద మొత్తంలో జనం, నాయకులు కార్యకర్తలు ఎస్ ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీ కి చేరుకున్నారు. కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రామనాథ్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మెడి సమ్మె రాజు, పైడిపల్లి గంగాధర్, బిజెపి ప్రోగ్రాం జిల్లా సహా కన్వీనర్ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాయకులు మహిళా నాయకులు, మండలాల అధ్యక్షులు, జిల్లా పదాధికారులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఏం సాధించారని సంబరాలు చేసుకుంటుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం




**- ప్రజల దృష్టిని మన్నించడంలో రేవంత్ రెడ్డి సర్కార్ దిట్ట**

**- కాంగ్రెస్ ప్రభుత్వానికి హైదరాబాద్ ప్రజలు**

**-తగిన బుద్ధి చెప్పడానికి రెడీగా ఉన్నారు**

**- రవికుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి (మన వెలుగు) డిసెంబర్ 05 :**భారతీయ జనతా పార్టీ రాష్ట్రశాఖ ఆదేశాల మేరకు అమలు కానీ 6 గ్యారెంటీలు ,66 మోసాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న ఇంతవరకు చాలా హామీలు నెరవేర్చలేక కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై నిరసనగా శేరిలింగంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులతో ర్యాలీగా వెళ్లి రెవెన్యూ సూపరిండెంట్ కి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఫల్యాలను అమలు కాని హామీలను వివరిస్తూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గద్దనెక్కడానికి అనేక అమలు కాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజల ఉసురు కాంగ్రెస్ పార్టీ పోసుకుంటుందని వాపోయారు.6 గ్యారంటీలు అన్నారు 420 హామీలు ఇచ్చారు కానీ ఈరోజు వరకు ఏ ఒక్క హామీ కూడా సంపూర్ణంగా అమలుకు నోచు లేక రాష్ట్ర ప్రజలు అయోమయ స్థితిలో ఉన్నారని గృహలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చదువుకునే బాలికలకు స్కూటీలు, కొత్త పెన్షన్స్, కొత్త రేషన్ కార్డ్స్, నిరుద్యోగులకు 4 వేల పెన్షన్, దివ్యాంగుల పెన్షన్స్,బీడీ కార్మికుల పెన్షన్స్, ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, ఇలా అనేక హామీలిచ్చి ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరం పూర్తయిన సందర్భంగా విజయోత్సవ కార్యక్రమాలు జరుపుకోవడం విడ్డూరమన్నారు.రైతులకు రైతు బీమా అన్నారు, పండిన పంటకు బోనస్ అన్నారు చివరకు రైతు పండించిన పంటలను కొనలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను, వారు అవలంబించిన ఆనవాళ్లను ఈ ప్రభుత్వం కూడా మూట కట్టుకొని పరిపాలన చేస్తున్న సందర్భంలో ఏదో ఒక రోజు ప్రజలు సరైన తీర్పిస్తారు మొన్న కెసిఆర్ కు పట్టిన గతి రేవంత్ రెడ్డికి కూడా పడుతుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్రావు,మణి భూషణ్,బుచ్చిరెడ్డి,నాగులు గౌడ్ , మహిపాల్ రెడ్డి,ఎల్లేష్,రామ్ రెడ్డి,మాణిక్,శ్రీధర్ గౌడ్,భూపాల్ రెడ్డి,నరసింగరావు ,ఆంజనేయులు సాగర్ ,నరసింహ చారి,గోపాల్ రావు,సీతారామరాజు, రాజేష్ గౌడ్ రమణయ్య, లక్ష్మణ్, మహేష్ ,అజిత్, చంద్రశేఖర్ యాదవ్,శివ సింగ్ ,వీరు యాదవ్,శాంతిభూ షణ్, కోటేశ్వరరావు రవి గౌడ్ ,జితేందర్,శ్రీనివాస్ యాదవ్,విజయేందర్, పవన్ యాదవ్ ,అరవింద్, జితేందర్ ,పద్మ ,మేరీ ,వరలక్ష్మి,విజయలక్ష్మి,జ్యోతి,అనూష, క్రాంతి ,కృష్ణ దాస్ , ఆంజనేయులు యాదవ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ



**వనపర్తి ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 05 :**వనపర్తి జిల్లా పెబ్బేరు మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ప్రత్యేక అధికారి ఎంపీడీవో రవీందర్,ఏఈ కార్తీక్, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ రామకోటి, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మార్కెట్ డైరెక్టర్ రామకోటి, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య మాట్లాడుతూ...ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో ఎన్.ఆర్ ఈజీఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో నూతన భవన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని వారన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి పరిపాలన పరంగా సిబ్బంది ఉండేందుకుగాను భవనం ఉండాలని ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నూతన భవనాలు నిర్మించనున్నా రని అన్నారు.కార్యక్రమంలో నాయకులు బాపనపల్లి రమేష్,గొడుగు పెద్ద ఎల్లస్వామి,చిన్న కిష్టన్న,వేణు రెడ్డి,రాజశేఖర్,రాంపోగు ఆంజనేయులు,ధారపోగు వెంకటేష్, కటికల బీసన్న,దాది శేఖర్,ప్రకాష్, రామాంజనే యులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఎలాంటి భద్రతాపరమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి

**భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 05 :**గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లనపేట గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లికార్జున స్వామి (మల్లన్న పేట జాతర) సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 6 తేదీ నుండి డిసెంబర్ 29వ తేదీ వరకు జరుగు జాతర సంద ర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచిం చారు.ఆలయ పరిసరాల్లో, క్యూలైన్ల లో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచన లు చేశారు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సంద ర్భంగా ఎస్పీ శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ఎస్పీ వెంట డిఎస్పి రఘు చందర్, ఎస్ఐ సతీష్ ఉన్నారు.

## బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన మాజీ మంత్రి



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 05 :**జగిత్యాల జిల్లా గొల్లపల్లి బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, రాష్ట్ర మార్క్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో గురుకుల పాఠశాల యొక్క రూపురేఖలు మార్చి పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్తు అందించాలని లక్ష్యంతో గురుకుల పాఠశాల యొక్క రూప రేఖలు మార్చి నాణ్యమైన విద్య ను ఆహారాన్ని వివిధ రకాల సౌకర్యాలు కల్పించి గురుకుల పాఠశాలకు వన్నెతెచ్చిన తీరు అమోఘం అలాంటిది ఈరోజు పాఠశాలలో జరుగుతున్న తీరు వల్ల దాదాపుగా ఇప్పటికీ ఎంతో మంది పిల్లలు మరణించడం జరిగింది, ఆహారం తిని హాస్పిటల్ లో చేరిన పిల్లలను చూస్తున్న చాలా సందర్భాలు ఉన్నాయి, ఈ ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు అందిస్తుందో చుడానికి వస్తే గెట్ కి తాళం వేసి లోనికి రానివ్వకుండా చేయడం ప్రభుత్వం యొక్క తీరుకు నిదర్శనం అని తరువాత పాఠశాలలో చదివే పిల్లలతో గేటు బయట నుండి పిల్లల్ని వివరాలు అడిగి తెలుసుకుని పలకరించడం జరిగింది. వారి వెంట మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులకు భయపడేదే లేదు

**అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం**

**జిల్లా నాయకులు భూక్య జంపన్న**



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) డిసెంబర్ 05 :**పేరుకే ప్రజాపాలనని చెప్పుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేతకాక బీఆర్ఎస్ మాజీ మంత్రులు ఎమ్మెల్యేలపై, దౌర్జన్యంగా కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రభుత్వం పెట్టే కేసులకు అదిరింది బెదిరేది లేదని ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న అన్నారు. హరీష్ రావుని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని, ఆయనను వెంటనే విడుదల చేయాలని భూక్య జంపన్న డిమాండ్ చేశారు.ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు,పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టుల పాలనలో లోపాలను గుర్తు చేస్తే కేసులు, గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు, ప్రభుత్వం లాక్కుంటున్న భూములపై ఎదిరిస్తే కేసులు, ప్రభుత్వం కూల్చుతున్న ఇండ్లకు అడ్డొస్తే కేసులు ప్రభుత్వం లోని వ్యవస్థలను వాడుకుని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే కేసులు,మాజీ మంత్రులు మా నాయకులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి లతోపాటు మా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,నాయకుల అరెస్ట్ లు అప్రజాస్వామికం, తక్షణం విడుదల చెయ్యాలని భూక్య జంపన్న అన్నారు.

## అంబులెన్స్ ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కి వినతి




**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 05 :**తానూర్ మండలం మండల కేంద్రంలో అంబులెన్స్ షెడ్ ఏర్పాటు చేయాలని మండలంలోని ఝరి బి గ్రామ పంచాయితీ ప్రజలు మండలంలోని ప్రజలు తాసిల్దార్ కోరారు.గురువారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ లింగమూర్తికి వినీతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్రి కే మాజీ సర్పంచ్. మారుతి పటేల్ ఝరి బి గ్రామ మాజీ ఉప సర్పంచ్ జె రాములు గైక్వాడ్ సాయినాథ్ ఝరి, శ్రీనివాస్ , మల్లేష్ తది తరులు పాల్గొన్నారు

## రాబోయే గ్రామ సర్పంచులు ముందడుగు వేస్తున్న యువత

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 05 :**రాబోయే స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో చాలా మంది యువత స్థానిక సంస్థల ఎన్నికలు అయినటువంటి రాబోయే సర్పంచ్ ఎన్నికలలో భాగంగా తానూర్ మండలం జరీ బి గ్రామం నుండి గైక్వాడ్ సాయినాథ్ జర్రీ బి మరియు జరి తాండ గ్రామాలకు ఎన్నో సేవా కార్యక్రమాలు అలాగే వాళ్ళ వెన్న ఉంటూ నిత్యం ప్రజా సేవలో ఉంటూ ఎవరికైనా ఆసుపత్రిలో పాలైన కూడా నేనున్నానంటూ ముందు ధైర్యం చూపి వెళ్లి ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ గ్రామ ప్రజలకి నేను ఉన్నాను అని భరోసా అలాగే చాలా రోజులు కూడా వాళ్ళ ఊరు నుంచి వచ్చే పేషెంట్లు ఏరియా హాస్పిటల్ కావచ్చు అలాగే ప్రైవేట్ ఆసుపత్రులు కావచ్చు గ్రామంలో యువతకు మరియు వృద్ధాప్య లకు పెన్షన్ లు, కానీ అలాగే యువతి మరియు యువకులకు చాలా ప్రోత్సాహకం నిత్యం గ్రామ ప్రజా సేవలో ఉంటూ ఇలాంటి అనేక సేవ గుణంతో ముందుకు వెళ్లారు అని ఆయన వెల్లడించారు.నిజమైన వ్యక్తి అయినటువంటి సాయినాథ్ గారు ఎన్నో రాత్రులు కూడా వాళ్లతోనే పేషెంట్ దగ్గర ఉండి హాస్పిటల్ లోనే పడుకొని ఇలాగే అనేక సేవా కార్యక్రమాలు చేశారు. కావున జరీ బి గ్రామ ప్రజలు కూడా ఆయనకు మద్దతు పలుకుతున్నారు. ఇలానే నిస్వార్థంతో పని చేస్తే కచ్చితంగా రాబోయే స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు అనగా మేము జర్రీ బి గ్రామ ప్రజలు ఆశీర్వదించాలని అలాగే ఆశీర్వదించినట్లయితే మారుమూల గ్రామం అయినటువంటి మహారాష్ట్ర బార్డర్ లో ఉన్న గ్రామం నికి ప్రజలు ఆశీర్వాదం ఇస్తే యొక్క మారుమూల జరి బి గ్రామానికి ఎంతో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన చెప్పడం జరిగింది.

## ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్య



**ములుగు ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 05 :**ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో విషాదం చోటు చేసుకుంది. గురువారం ప్రేమ విఫలం కావడంతో పులిమాదిరి క్రాంతి (24) అనే యువకుడు ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ప్రేమ కారణమా మరేదైనా ఉందా అనే వివరాలు తెలియాల్సి ఉంది. యువకుడి మరణంతో ఆ కుటుంబం లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నగేష్ నాయక్ నియామకం



**శేరిలింగంపల్లి (మన వెలుగు) డిసెంబర్ 05 :**శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియామకమైన సందర్భంగా నగేష్ నాయక్ శేరిలింగంపల్లి నియోజకవర్గ పిసిసి ప్రతినిధి సత్యం రావుని మర్యాదపూర్వకంగా కలిసి నియామకానికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేసి నాగేష్ నాయక్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన పిసిసి ప్రతినిధి సత్యం రావు.

## కాంగ్రెస్ యువజన అధ్యక్షుడిగా జాకీర్ షరీఫ్



**శేర్లింగంపల్లి (మన వెలుగు) డిసెంబర్ 05 :**రాష్ట్రవ్యాప్తంగా జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షుడిగా జాకీర్ షరీఫ్ అలియాస్ పటేల్ ఘనవిజయం సాధించారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో జాకీర్ షరీఫ్ పటేల్ 550 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా జాకీర్ షరీఫ్ మాట్లాడుతూ తాను దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి ఎల్లప్పుడు తీసుకువెళ్తూ పార్టీ ఎదుగుదలకు పనిచేస్తానని జాకీర్ షరీఫ్ చెప్పారు. తనను గెలిపించిన శేర్లింగంపల్లి యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరోగ్య పాఠశాల ప్రారంభించిన 22 రోజుల్లోనే విద్యార్థుల్లో ఘననీయమైన మార్పు





**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 05 :**విద్యార్థుల మంచి భవిష్యత్తు కు రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలనే సంకల్పం తో జిల్లా పాలనా ధికారి రాజర్షి షా రూపొందించిన ఆరోగ్య పాఠశాల కార్యక్రమం సందర్భంగా గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్టూడెంట్ చాంపియన్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల నుండి వచ్చిన ప్రభుత్వ పాఠశాలల స్టూడెంట్ చాంపియన్ లు వారి వ్యక్తిగతంగా మార్పులు, తోటివారి లో, కుటుంబం లో మార్పులు తీసుకురావడం జరిగిందని వారి మాటల్లో జిల్లా పాలనాధికారి వివరించారు. ఆరు సూత్రాలను పాటిస్తూ పాఠశాలల్లో ఉదయం ప్రార్థన సమయం లో , సాయంత్రం సమయంలో ఉపాధ్యాయులు చెప్పే వాటి పై అవగాహన చేసుకొని ఇంట్లో తల్లిదండ్రుల తో చర్చించడం జరుగుతుందని, అలాగే కుటుంబం లో మద్యం, పొగాకు సేవిస్తే వచ్చే అనారోగ్యాల పై క్లుప్తంగా వివరించి వాటికి దూరంగా ఉండాలని అవగాహన కల్పించడం జరుగుతుం దన్నారు. విద్యార్థుల్లో పొగాకు, గుట్కా తినేవారు సైతం ఇక నుండి వాటి జోలికి వెళ్లమని ప్రతిజ్ఞ చేశారని వివరిం చారు. ఈ కార్యక్రమం ద్వారా తెలియని విషయాలు తెలుసుకొని వాటిని పాటిస్తూ ఆరోగ్యంగా, ఒత్తిడికి లోను కాకుండా, విద్యార్థులు సొంతంగా పరిశుభ్రత అలవాట్లను పాటిస్తూ, చేతులు శుభ్రం చేసుకొని తిన్న తరువాత ప్లేట్స్ శుభ్రం చేసుకొని పద్ధతి పాటించడం జరుగుతున్నదని అన్నారు. ఆరోగ్య పాఠశాల కు ముందు ఆరోగ్య పాఠశాల ప్రారంభించిన తర్వాత విద్యార్థుల్లో చాలా మార్పులు చోటు చేసుకున్నాయని, ఈ కార్యక్రమం ఇంకా ముందుకు సాగాలని తెలిపారు. అలాగే కొంత మంది పిల్లలు భోజనం చేసేటప్పుడు కూరగాయలు, టమాటా, కరివేపాకు, తదితర తినకుండా పడేసేవారమని వాటి పోషక విలువలు తెలిసిన తర్వాత తింటున్నమని, అలాగే కోడి గ్రుడ్లు తినని వారు కూడా తింటున్నారని, అరటి పండ్లు, పల్లి భట్టి, తదితర వాటిని ఇష్టంగా తింటున్నామని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటున్నామని, విద్యార్థులు వారి మాటల్లో వివరించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధి కారి విద్యార్థులు, ఉపాధ్యాయుల అభిప్రాయాలు విని, ఈ ఆరోగ్య పాఠశాల కార్యక్రమం జిల్లాలో 14 నవంబర్ 2024 ప్రశ్రభించి ఈ రోజు కు 22 రోజులు గడిచాయని, విద్యార్థు లకు కలిగిన లాభాలు , పిల్లలలో కలిగిన మార్పులు వ్యక్తి గత పరిశుభ్రత పిల్లలు సొంతంగా పరిశుభ్రత అలవాట్లను అలవర్చుకోవడం మంచి శుభ పరిమణామన్నారు. ఈ సందర్భంగా స్టూడెంట్ చాంపియన్ లకు సర్టిఫికెట్స్ అంగజేశారు. ఈ కార్యక్రమం ప్రతి విద్యార్థికి చేరువయ్యేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, ఆరోగ్య పాఠశాల ద్వారా ప్రతి విద్యార్థుల్లో అవగాహన కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ప్రణీత, ఎంఈఓ లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## 1 కోటి 26 లక్షల 66 వేల 189 మంది ఉచిత ప్రయాణం వినియోగించుకున్నారు





### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 05 :**ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా 5 వ రోజు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రీజియన్ పరిధిలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజా విజయోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పాలనాధికారి రాజర్షి షా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తెలంగాణ రాష్ట్రంలో మహిళలందరికీ ఆధార్ గుర్తింపుతో ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణం కొనసాగుతుందని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 1 కోటి 26 లక్షల 66 వేల189 మంది ఉచిత బస్ ప్రయాణం వినియోగించుకొని 84 కోట్ల 64 లక్షల 82 వేల రూపాయ లు ఆదా చేయడం జరిగిందని తెలిపారు. మహా లక్ష్మి పథకం అమల్లోకి వచ్చిన తరువాత ఆర్టీసీ బస్సులో మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ఏడాది కాలంలో 14 కొత్త బస్సులు జిల్లాకు వచ్చాయని అన్నారు. ఈ సందర్భంగా బస్ లో ప్రయాణించే ప్రయాణి కులు బస్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం ప్రయాణికులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం తీసుకురా వడం ఎంతో సంతోషంగా ఉందని , కొంత డబ్బును ఆదా చేసుకోవడం జరుగుతుందని, బస్ లు సమయపాలన పాటిస్తూ ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా సురక్షితంగా చెరవేస్తున్నారని, ఈ సందర్భంగా ప్రభుత్వా నికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పాలనా ధికారి ప్రయాణికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ సోలమన్, అదిలాబాద్ డిపో మేనేజర్ కల్పన, ఆర్టీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలీసు సిబ్బందికి పూర్తి శిక్షణను అందించాలి







**ఇచ్చోడా పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**రిసెప్షన్, స్టేషన్ పరిసరాలు, సిబ్బంది**

**పనివేళలపై పరిశీలించిన జిల్లా ఎస్పీ**

**రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలి**

**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 05 :**ఆదిలాబాద్ జిల్లాకు వచ్చిన నూతన పోలీసు కానిస్టేబుల్ అన్ని పోలీస్ స్టేషన్ నందు విధులను నిర్వర్తించడం జరుగుతుంది వీరందరికీ పోలీస్ స్టేషన్ విధులపై పోలీస్ స్టేషన్ నిర్వహణపై పూర్తి అవగాహన కల్పిస్తూ విధులను సక్రమంగా నిర్వర్తించే విధంగా చూడాలని అధికారులను సూచించిన జిల్లా ఎస్పీ గౌష్ ఆలం . ఈ సందర్భంగా గురువారం ఇచ్చోడ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది పనితీరును పరిశీలించారు. మొదటగా రిసెప్షన్ సెంటర్ ను పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ బాధితులకు సరైన సమయంలో న్యాయం చేకూరే విధంగా సంబంధిత అధికారులను కేటాయిస్తూ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఎలాంటి నిష్పక్షపాతం లేకుండా ప్రజలకు న్యాయం చేకూరే విధంగా ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని నిరంతరం గస్తీ నిర్వహిస్తూ ఎలాంటి అసాంఘిక సంఘటన చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణాన్ని కొనసాగించే విధంగా ఉండాలని సూచించారు. నూతన సిబ్బందికి పోలీస్ స్టేషన్ పనితీరు నిర్వహణ సైబర్ క్రైమ్, సిటీ ఎన్ఎస్, సాంకేతిక పరిజ్ఞానంపై, సిసిటీవీ ల నిర్వహణపై, పాత నేరస్తుల కదలికలపై, పూర్తి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ సిఐ భీమేష్, ఎస్సై తిరుపతి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆ క్యాన్సర్ ముప్పు.. పురుషులకే ఎక్కువ!

ప్రోస్టేట్ క్యాన్సర్తోపాటు మరికొన్ని క్యాన్సర్ల బారినపడుతూ పురుషులు ప్రాణాలు కోల్పోతున్నారు. క్యాన్సర్కు ఆడ, మగ, చిన్న, పెద్ద తేడా లేదు. కానీ, మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, పొగాకు ఉత్పత్తుల వాడకం, జన్యుపరమైన సమస్యల కారణంగా మగవాళ్లు అధికంగా క్యాన్సర్ రోగాల బారినపడుతున్నారు. మగవాళ్లని వెంటాడుతున్న క్యాన్సర్లపట్ల వాళ్లకు అవగాహన ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. పురుషులకు ఎలాంటి క్యాన్సర్లు ఎక్కువగా వస్తున్నాయి? వాటికి కారణాలు, చికిత్సతోపాటు ఆ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు నేటి ఊపిరిలో తెలుసుకుందాం.ఎ క్యాన్సర్.. అత్యంత ప్రమాదకరమైన వ్యాధి. దీని బారినపడుతున్నవాళ్లు ఏటా పెరుగుతున్నారు. ఈ వ్యాధి సోకే సగటు వయసు కూడా తగ్గిపోతున్నది. ఆధునిక వైద్య విధానాలు, సాంకేతిక పద్ధతుల్లో ఎంతో అభివృద్ధి జరిగింది. వీటి ద్వారా క్యాన్సర్ని గుర్తించడం, చికిత్స చేయడంలో ఎంతో మార్పు వచ్చింది. అయినా అవగాహనారాహిత్యం వల్ల క్యాన్సర్ మరణాలు సంభవిస్తూనే ఉన్నాయి. ప్రోస్టేట్ క్యాన్సర్తోపాటు నోటి క్యాన్సర్, పెద్దపేగు క్యాన్సర్, చర్మ క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడుతున్నవాళ్లలో పురుషులే ఎక్కువగా ఉంటున్నారు.

క్యాన్సర్ బారినపడిన పురుషుల్లో ప్రోస్టేట్ క్యాన్సర్లే ఎక్కువ. సాధారణ క్యాన్సర్లతోపాటు పురుషులకు మాత్రమే వచ్చే ప్రోస్టేట్ క్యాన్సర్ బారినపడేవాళ్లు పెరగడం ఆందోళన కలిగించే పరిణామం. పురుష జననేంద్రియ వ్యవస్థలో ప్రోస్టేట్ అనే గ్రంథి ఉంటుంది. ఇందులో వీర్యం ఉత్పత్తి అవుతుంది. అలాగే మూత్ర విసర్జన, వీర్యస⎕లనాలను ఇది నియంత్రిస్తుంది. ఈ గ్రంథి మూత్రం రావడం, మూత్ర విసర్జన ఆపడం వంటి (స్విచ్చింగ్) నియంత్రణలకు ప్రేరణనిస్తుంది. మూత్రాశయానికి కింద, పురుష నాళానికి పైన ప్రోస్టేట్ గ్రంథి కడుపులో అమరి ఉంటుంది. ఇది పురుష జననాంగాలకు సమీపంలో ఉంటుంది. ఈ గ్రంథికి క్యాన్సర్ సోకితే దానిని ప్రోస్టేట్ క్యాన్సర్ అంటారు. ప్రోస్టేట్ గ్రంథి క్యాన్సర్ బారినపడినప్పుడు మూత్రం విసర్జనలో తేడాలుంటాయి. మంట లేదా నొప్పి, మూత్ర విసర్జన పూర్తయిన భావన కలగకపోవడం లాంటి మార్పులుంటాయి. అలసట ఉంటుంది. ఈ లక్షణాలను చాలామంది పట్టించుకోరు. పరీక్షలు చేయించుకోరు. అందువల్ల ప్రోస్టేట్ క్యాన్సర్ని చాలా ఆలస్యంగా గుర్తిస్తున్నారు. తొలి దశల్లో గుర్తిస్తే ఏ క్యాన్సర్ని అయినా తేలిగ్గా నివారించవచ్చు. కానీ, ప్రోస్టేట్ క్యాన్సర్ లక్షణాలు తొందరగా బయటపడకపోవడం, బయటపడినా గుర్తించకపోవడం వల్లనే చివరి దశల్లో ఎక్కువ మంది వైద్యులను సంప్రదిస్తున్నారు. కాబట్టి మరణాలు కూడా పెరుగుతున్నాయి. ఈ వ్యాధి బారినపడకుండా మగవాళ్లు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

పురుషుల్లో.. కడుపులో జననాంగాలకు సమీపంలో నొప్పి కలిగితే ఇతర నొప్పి అనుకుని వదిలేస్తుంటారు. కొంతమంది ఆ నొప్పి గురించి అవగాహన లేక, ఉన్నా చెప్పుకోవడానికి సిగ్గుపడతారు. అదే తగ్గిపోతుందిలే అనే భావనతో ఉంటారు. కొన్నాళ్ల తర్వాత సమస్య తీవ్రంగా ఉంటే వైద్యులను సంప్రదిస్తారు. ఇలాంటి సమస్యలు వస్తే నిర్లక్ష్యం చేయకుండా ప్రోస్టేట్ క్యాన్సర్ని గుర్తించే ప్రోస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్ (పీఎస్ఏ) రక్త పరీక్ష చేయించుకోవాలి. ఈ పరీక్ష క్యాన్సర్ని నిర్ధారించలేదు. కాబట్టి ప్రోస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్ స్థాయిని బట్టి తర్వాత ఎం.ఆర్.ఐ., బయాప్సీ పరీక్షలు కూడా చేయించుకోవాలి. సాధారణంగా 50 ఏళ్లు దాటిన పురుషులు ఏడాదికి ఒకసారి ప్రోస్టేట్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవాలి. ప్రోస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్ రక్తపరీక్ష, డిజిటల్ రెక్టల్ పరీక్ష ద్వారా ప్రోస్టేట్ ఆరోగ్యాన్ని నిర్ధారిస్తారు. ఒకవేళ తండ్రి, తల్లి వైపు రక్తసంబంధీకుల్లో ఎవరైనా ప్రోస్టేట్ క్యాన్సర్ బారినపడితే 40 ఏళ్ల వయసు నుంచే ఏడాదికి ఒకసారి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష చేయించుకోవాలి.

**పుట్టుమచ్చలతో పొంచి ఉన్న ముప్పు**

స్త్రీ, పురుషుల్లో చర్మంపై ఏర్పడే పుట్టుమచ్చలు కొన్ని సందర్భాల్లో చర్మ క్యాన్సర్లకు దారితీయొచ్చు. అందుకని చర్మంపై ఏర్పడే పుట్టుమచ్చలు పరిమాణంలో, ఆకారంలో మార్పులు గుర్తిస్తే వైద్యులను సంప్రదించాలి. చర్మంపై ఉన్న పుట్టుమచ్చలు సాధారణమైనవా లేక క్యాన్సర్ మచ్చలో నిర్ధారించేందుకు ఏబీసీడీఈ పద్ధతిని అనుసరించాలి. ఏబీసీడీఈ పద్ధతి అంటే%౩

ఏ– ఒక పుట్టుమచ్చను రెండు అర్ధ భాగాలుగా విభజించి చూసినప్పుడు రెండు భాగాలు ఒకేలా ఉండకూడదు.

బీ– పుట్టుమచ్చ అంచులు లేత రంగులో లేదా గరుకుగా ఉండకూడదు.

సీ– పుట్టుమచ్చ రంగులో మార్పు రాకూడదు.

డీ– పుట్టుమచ్చ వ్యాసం 1/4 అంగుళం కన్నా ఎక్కువగా ఉండకూడదు.

ఈ– పుట్టుమచ్చ చర్మం మీద ఉబ్బెత్తుగా, వాచినట్లుగా ఉండొద్దు.

పుట్టుమచ్చను పరిశీలించినప్పుడు పై లక్షణాలు ఉన్నట్లయితే వైద్యుణ్ని సంప్రదించాలి.

**పెద్దపేగు క్యాన్సర్**

పెద్దపేగులో తొలుత చిన్న గుల్లలు ఏర్పడి, అవి క్రమంగా క్యాన్సర్ కణుతులుగా మార్పుచెందే ప్రమాదం ఉంది. ఈ లక్షణాలు తరచుగా ఎదుర్కొంటుంటే పెద్దపేగు క్యాన్సర్గా అనుమానించాలి. ఆలస్యం చేయకుండా వైద్యులతో నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలి.

దయేరియా, మలబద్ధకం సమస్యలు దీర్ఘకాలంగా ఉండటం.

పొత్తికడుపు భాగంలో నొప్పి లేదా పట్టేసినట్లు ఉండటం.

ఆకస్మికంగా బరువు తగ్గడం.

మలద్వారం వద్ద రక్తస్రావం కావడం, మలంలో రక్తం పడటం.

వీరు అప్రమత్తంగా ఉండాలి